జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం । 13 । ఆగస్టు । 2025 । పేజీలు: 14



## ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని మంత్రికి వినతి

2



# రాబోయే మూడు రోజులు భారీ నుంచి

# అతి భారీ వర్షాలు



**అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**జిల్లా కలెక్టరేట్ ,మహేశ్వరం, 12, (ప్రజా జ్యోతి):** రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం సాయంత్రం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాబోయె 72 గంటలు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, సంబంధిత ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయె 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ఎక్కడ ఏం జరిగినా వెంటనే సమాచారం కంట్రోల్ రూం కు చేరేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదని, సహాయక ..మిగతా 2లో

## రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో

## చల్లగా ఉండాలి

**ప్రజలందరికీ అంతా మంచి జరగాలి**


**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న**

**మాజీ మంత్రులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య**

**మంత్రులకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ**



మహేశ్వరం, ఆగస్టు 12,(ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని మాజీ మంత్రులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ..మిగతా 2లో



## పేదవాళ్లను ఆదుకునే

## ప్రభుత్వం కాంగ్రెసే

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**పలు గ్రామాల్లో రూ. 8.71 కోట్లతో అభివృద్ధి పనులు**

**రూ. 85 లక్షలతో సహకార సంఘం భవనం ప్రారంభం**

**5 వేల మందికి నూతన రేషన్ కార్డుల పంపిణీ**

**నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి మరింత ప్రాధాన్యత**

**ఏడాదిన్నరలో నియోజకవర్గ అభివృద్ధికి రూ. 600 కోట్లు**

యాచారం, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): పేదవాళ్లను ఆదుకునే పార్టీ పేదవాళ్ళ గుండెల్లో ఉండే పార్టీ ఏ పార్టీ లేదని కేవలం కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మేడిపల్లి, నాన్నకు నగర్ లో రూ. 8.71 కోట్ల ..మిగతా 2లో

## ప్రతి ఒక్కరు పరిసరాలను

## పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**17వ డివిజన్ సూర్యోదయ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**



రాజేంద్రనగర్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ..మిగతా 2లో

## రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి



**మొదటి పేజీ తరువాయి...**

నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ 42వ వార్షికోత్సవ బోనాల ఉత్సవాలు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ అతి పురాతన స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం బోనాల ఉత్సవానికి అశేషంగా తరలివచ్చిన భక్తులు తాళమేళాలతో, డప్పుల వాయిద్యాలతో, పోతరాజుల వీరంగంతో, శివసత్తుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారని తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రజలందరికీ అంతా మంచి జరగాలని కోరుకున్న కోరికలు నెరవేరే విధంగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు. ఉత్సవాలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించిన మున్సిపల్ సిబ్బంది, పోలీస్ శాఖకు సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి గళ్ళ రత్నం, అధ్యక్షులు జిల్లల లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ సుమన్, ఆలయ ఈవో మోహన్ రావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాళ్లను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెసే

**మొదటి పేజీ తరువాయి...**

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు, మాల్ లో రూ. 85 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సహకార సంఘం భవన ప్రారంభంతోపాటు, 5 వేల మందికి నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను మండల కేంద్రంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటూనే చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్క రేషన్ కార్డులు ఇండ్లు ఇండ్ల స్థలాలు పేద ప్రజలకు అందలేదన్నారు. ఇచ్చినవన్నీ హామీలను నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ. 500లకు వంట గ్యాస్ ఇలా అన్ని సంక్షేమ పథకాల లబ్ధి విషయంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో పర్యటించి సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా చూసేలా ప్రభుత్వం ఆదేశిస్తుందన్నారు. ఏడాదిన్నరలో దాదాపు రూ. 6 వందల కోట్లు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో నూటికి నూరు శాతం పేదలకు ఇళ్లు ఇవ్వడం, గ్రామాల అభివృద్ధి, గ్రామాల్లో అంతర్గత రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం ఓవైపు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మరోవైపు ప్రజలందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడంలో ముందుంటున్నామన్నారు. గ్రామాల్లో ప్రతి పేదవారి గడప తట్టడమే తన లక్ష్యం అన్నారు. గ్రామాల్లో ప్రతి పేదవారికి సేవలందించడం అధికారుల లక్ష్యం కావాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగుతుందని ఐదేళ్లలో నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపాలన్నదే తన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో

కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్రెడ్డి, వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీలు గజ్జి రామకృష్ణ , కే శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అక్బర్, నరసింహా, అధికారులతోపాటు బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, నాయకులు ఉప్పల భాస్కర్, వరికుప్పల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు

**మొదటి పేజీ తరువాయి...**

చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండి,మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని, అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. గతంలో ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడిందని, అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలాచర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. హైదరాబాద్ లో ప్రమాద స్థాయికి నీరు చేరిన చోట ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అలెర్ట్ చేయాలని వర్షాల నేపథ్యంలో మూడు కమిషనరేట్ లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని, వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలని తెలిపారు.మన వ్యవస్థలో 24 గంటల్లో 2 సీఎం.మీ వర్షంను దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం






అయ్యాయని, క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలని,పరిస్థితులను బట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలని, ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలని ఆయన అన్నారు.

అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని,మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయొద్దని,

సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సిఎం తెలిపారు. రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పని చేయాలని సూచించారు.

వచ్చే 3 రోజులు వాతావరణ శాఖ భారీ వర్ష సూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు.

వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సి నారాయణ రెడ్డి సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తు చా తప్పకుండ పాటించాలని కలెక్టర్ అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలని అన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకుఅధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాబోయే 72 గంటలు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అందరు సమన్వయంతో బృందాలుగా ఏర్పడి పని చేయాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, మహేశ్వరం డిసిపి సునీత, ఆర్డీవోలు, సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 17వ డివిజన్ సూర్యోదయ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ



యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని మంత్రికి వినతి

**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 12(ప్రజా జ్యోతి):** బోయిన్ పల్లి మార్కెట్ యార్డుకు ఆనుకుని ఉన్న 8ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని మంగళవారం సెక్రటేరియట్ లో రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బోయిన్ పల్లి మార్కెట్ యార్డు సమీపంలోని 8ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి నియోజకవర్గంలో ఇళ్ళు లేని అర్హులైన నిరుపేదలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.నియోజకవర్గంలో స్వంత ఇళ్ళు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని వారికి ప్రభుత్వ భూమిలో ఇళ్ళు నిర్మిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని మంత్రులకు ఎమ్మెల్యే వివరించారు.స్పందించిన మంత్రులు సంబందిత అధికారులకు ఆదేశాలు జారిచేసి అక్కడి ప్రభుత్వ భూమిలో ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు తెలిపారు.

# మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

### డ్రైవర్లకు పెంచిన వేతనాలు అమలు చేయాలి

### సీఐటీయూ, మున్సిపల్ కార్మిక సంఘాల డిమాండ్



**తాండూర్ ఆగస్టు 12(ప్రజా జ్యోతి:** పురపాలక సంఘం పరిధిలో పనిచే స్తున్న కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాస్, మున్సి పల్ కార్మిక సంఘాల నాయ కులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో పని చేస్తున్న అన్ని రకాల కార్మికులకు కనీస వేత నంగా రూ 26 వేల రూపా యలు ఇవ్వా లన్నారు. అలాగే డ్రైవర్ల కు సకా లంలో దుస్తులు, సబ్బులు, నూనెలు, బెల్లం, చేతి తోడుగులు షూస్ వంటివి నాణ్యత కల్గినవి ఇవ్వాలని కోరారు. కొన్ని దశాబ్దాలుగా తాండూ ర్ మున్సిపల్ లో పని చేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ప్రభుత్వం ఉద్యోగు లుగా గుర్తిం చాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వు లను అమలు చేయకుండా ప్రభుత్వం కార్మికులతో శ్రమదోపిడి చేయిస్తుందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలకులు గత ఎన్నికల్లో కార్మి కులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తు న్నదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు కేటగిరీల వారి వేతనాలు చెల్లించాలని పోరాటం చేస్తున్న ప్పటికీ ప్రభుత్వ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని మున్సిపా ల్టీలలో పని చేస్తున్న కార్మికులకు పిఎఫ్ విధానం ను అమలు చేసి కార్మికుల ఖాతాలో క్రమం తప్పకుండా జమ చేయా లన్నారు. అంతే గాకుండ ఈఎస్ఐ అమలు చేయడంలో కూడ ప్రభు త్వం నిర్లక్ష్యంగా వ్యవహా రించడం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్, సీఐటీయూ తాండూర్ పట్టణ మున్సిపల్ వర్కర్స్ గౌరవాధ్యక్షుడు కె రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, భాస్కర్, ఎం అశోక్, గోపి నాయక్, ముకుంద్, డి లక్ష్మణ్, మల్లప్ప, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

### కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చిట్టెం పల్లి సుభాష్



**మోమిన్ పేట్ ఆగస్టు 12 ప్రజా జ్యోతి**
ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెం పల్లి సుభాష్ అన్నారు , మంగళవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని పల్లె గుట్ట తండా లో మేఘవత్ సంధ్య భర్త మహేందర్ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు మొదటి విడతలో వచ్చిన ఇండ్లు తొందరలో ప్రారంభించాలని వారు కొనియాడారు ఇందిరమ్మ ఇండ్లకు ప్రతి ఒక్కరు ముగ్గు వేసుకొని పనులు ప్రారంభించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీణ, రవీందర్ , రామ్, ధనరాజ్.

## జిల్లాకు గ్రామపంచాయతీ అధికారులు రాబోతున్నందున ప్రణాళికలు సిద్ధం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 12(ప్రజా జ్యోతి):** జిల్లా కు గ్రామ పంచాయతీ అధికారులు రాబోతున్నందున క్లస్టర్ వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో అన్ని మండలాల తహసీల్దార్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి పి ఓ ల నియామకం జరుగబోతున్నందున మండలాలో క్లస్టర్ వారీగా గ్రామాలను గుర్తించి ఒక క్లస్టర్ లో ఎన్ని గ్రామాలు ఉంటాయి, వాటిని గుర్తించి ప్రణాళిక లు సిద్ధం చేయాలనీ ఆదేశించారు. మండలాల తహసీల్దార్ లు అందరు తమ పరిధిలో ఉండే మీ సేవ సెంటర్ లను తనిఖీ చేయాలనీ, సెంటర్ లలో జరిగే పనులపై వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్ డి ఓ వాసు చంద్ర, అన్ని మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

## మరికల్ గ్రామంలో ఆవు,లేగ దూడపై దాడి చేసి తిన్నా వీధి కుక్కలు





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 12 :**
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల్ కేంద్ర పరిధిలోని మరికల్ గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో ఆవు,లేగ దూడపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.కొంతమంది రైతులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మరికల్ గ్రామానికి చెందిన జంబగల కృష్ణయ్య అనే రైతు గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్దగల దొడ్లో పశువులను కట్టేసి ఇంటికి వెళ్లిపోయాడు. మంగళవారం తెల్లవారుజామున దొడ్డి వద్దకు వెళ్లి చూడగా ఆవు,లేగ దూడ పై దాడి చేసి చంపి తినేసిన వీధి కుక్కలు.తనకు ఆవు,లేగ దూడ సుమారు వాటి విలువ 50 వేల రూపాయల వరకు ఉండొచ్చని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.పాల వ్యాపారం చేసుకుంటూ కుటుంబ పోషణకై ఆ రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అత్యంత వైభవంగా సూర్యగిరి ఎల్లమ్మ ఘట్టం ఊరేగింపు

### బైకన్ భూలక్ష్మి వెంకటేష్ యాదవ్ ఇంటి నుండి ఘట్టం ఊరేగింపు

### శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న

### బైకని సదానంద్ యాదవ్ అనిల్ యాదవ్





**మహేశ్వరం, ఆగస్టు 12,(ప్రజా జ్యోతి)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ 42వ ఉత్సవాల భాగంగా అమ్మవారి ఘటం ఊరేగింపు మొదటి రోజు బైకన్ భూలక్ష్మి వెంకటేష్ యాదవ్ ఇంటి నుండి ఘట్టం ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. రావిరాల గ్రామంలో ప్రధాన వీధుల గుండా అమ్మవారి ఘట్టం ఊరేగింపు కన్నుల విందుగా జరిగింది. గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కట్ట ఊరేగింపులు తిలకించారు. అమ్మవారి నమ్ముకున్న భక్తులకు కొంగుబంగారం శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకుంటూ ఉంటారు ప్రతి మంగళవారం 42 సంవత్సరం వార్షికోత్సవ ఉత్సవాల భాగంగా ఈ సంవత్సరం భారీ ఎత్తున ఉత్సవాల ఏర్పాట్లు జరుగుతున్నాయి రాత్రి జరిగిన ఘట్టం ఊరేగింపు కార్యక్రమంలో బైకన్ భూలక్ష్మి వెంకటేష్ యాదవ్ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను వెంటనే ప్రారంభించాలి

**తిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పుష్పలీల**



**యాలాల్ ఆగస్టు 12 రాయజ్యోతి** వికారాబాద్ జిల్లా యాలాల మండలం తిమ్మాయపల్లి గ్రామపంచాయతీలో మంజూరైన ఇంద్రమ్మ ఇండ్లను వెంటనే ప్రారంభించాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో పుష్పలీల అన్నారు మంగళవారం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి నరసింహతోపాటు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు సమావేశమై మంజూరైన ఇండ్లను వెంటనే పనులను ప్రారంభించే విధంగా చూడాలని అన్నారు దశలవారీగా ఇండ్లు లేని వారికి మంజూరు చేయాలంటే మొదట మంజూరైన ఇండ్లు పూర్తి చేయవలసిన అవసరం ఉందన్నారు ఇంద్రమ్మ ఇండ్ల విషయంలో పై అధికారులు కూడా ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని తెలిపారు అందుకే వెంటనే మంజూరైనవారు ప్రారంభిస్తే మిగతా వారికి కూడా ఇండ్లు చేయించడం జరుగుతుందని అన్నారు

## దౌల్తాబాద్ మండల నూతన ఏపీఎంగా వెంకన్న





**దౌల్తాబాద్ ఆగస్టు, 12(ప్రజాజ్యోతి):** తెలంగాణ లోని మహిళలందరను కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని నూతనంగా దౌల్తాబాద్ మండలానికి వచ్చినటువంటి ఏపీఎం వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మండలం లో ఇన్నార్లు ఏపిఎంగా హరి నారాయణ విధులు నిర్వహిస్తుడడంతో బదిలీపై కొడంగల్ మండలం నుండి దౌల్తాబాద్ మండలం నికి వెంకన్న వచ్చారు. ఈ సందర్భంగా ఏపీఎం వెంకన్న మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే మహిళా లందరు మహిళా సంఘాలలో ఉండాలని మహిళా సంఘాలలో ప్రతి ఒక్కరు రుణాలు తీసుకోవలన్నారు. అలాగే మండలం లోని మహిళ సమాఖ్య భవనంలో అన్ని గ్రామాల వివోఏ లతో మరియు గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలతో సమావేశం నిర్వహించి రక్షాబంధన్ కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమం లో ఏపీఎం వెంకన్న, సీసీలు హరి నారాయణ,రామకృష్ణ, బాలరాజు,జయమ్మ, రాజు, అకౌంటెంట్ ఆనంద, వి ఓ ఏ లు, అధ్యక్షురాలు, సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ తక్షణమే పూర్తిగా అందజేయాలి

**మిల్లర్లను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 12(ప్రజా జ్యోతి):** రబీ 2024–25 సీజన్‌కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సిఎంఆర్)ను మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలని, అదేవిధంగా ఖరీఫ్ తో పాటు రబీ 2025–26 సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో నిర్వహించిన రైస్ మిల్లర్ల జిల్లా సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు సిఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సమయానికి అందజేయాలని తెలిపారు. మిల్లర్లు తమకు అప్పగించిన ధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా భావించాలని ఆయన మిల్లర్లకు సూచించారు. ఎఫ్‌సీఐ అధికారులు డెలివరీలకు అనుగుణంగా తగిన సంఖ్యలో గోదాములను ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలి అని పేర్కొన్నారు. గోదాముల్లో సరైన తరలింపు కోసం తగినంత మంది హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆయన కోరారు. బియ్యం నిల్వ, రవాణా సదుపాయం కలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో ,డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

### కలెక్టరేట్ లో ఏసిబికి చిక్కిన

## జూనియర్ అసిస్టెంట్ సుజాత

**వివరాలు వెల్లడించిన ఏసిబి డిఎస్పీ ఆనంద్ కుమార్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు12(ప్రజా జ్యోతి):** ఒక రైతు నుంచి రూ.15000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చోటు మంగళవారం చేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పీ ఆనంద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ...వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం వట్టి మినపల్లి గ్రామానికి చెందిన ఒక రైతుకు 2 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కొందరు వ్యక్తులు పట్టా భూమి అంటూ దానిని కబ్జా చేశారు. ఈ విషయంలో నవాబ్ పేట్ తహశీల్దార్ కు రైతు పిర్యాదు చేశారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి ఫైల్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చింది. ఆ ఫైల్ ను కలెక్టర్ ముందు పెట్టేందుకు కలెక్టర్ కార్యాలయంలో ఈ సెక్షన్ లో పని చేసే జూనియర్ అసిస్టెంట్ సుజాత రూ.5000 లంచం అడుగగా రైతు సుజాతకు రూ.5000 ఫోన్ పే చేశారన్నారు. కలెక్టర్ ముందు ఆ ఫైల్ పెట్టి పని పూర్తి అయింది. ఆ తరువాత మళ్ళీ ఫైల్ నవాబ్ పెట్ తహశీల్దార్ కార్యాలయానికి పంపేందుకు మరో రూ.20,000 లంచంను సుజాత డిమాండ్ చేసింది. అంత ఇచ్చుకోలేనని రూ.15000 ఇస్తానని చెప్పారు. మళ్ళీ మళ్ళీ కాల్ చేసి విసిగించడంతో విసిగిపోయిన రైతు ఏసీబీ వారిని ఆశ్రయించగా కలెక్టరేట్ లోనే లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయిందన్నారు. ఈ ఈ కేసులో ఎవ్వరేవ్వరు ఉన్నారనే దానిపై ఎంక్వరి చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకైతే కేవలం సుజాత మాత్రమే ఉందని నిర్ధారణ అయ్యిందన్నారు. లంచం తీసుకున్న సుజాతను అరెస్టు చేసి రిమాండ్ కు పంపిస్తున్నట్లు తెలియజేశారు. ఎవ్వరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని తెలిపారు.

## చెరువుల పునరుద్ధరణకు కఠిన చర్యలు తీసుకుంటాం: వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం నగరంలోని అన్ని చెరువుల పునరుద్ధరణ కోసం కఠిన చర్యలు తీసుకుంటూ కృషి కొనసాగిస్తోందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ శ్రీ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఈఈ ఇరిగేషన్ నారాయణ, ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఈఈ ఇంద్ర బాయి,డీఈ శ్రీదేవి,ఏఈ ప్రశాంత్,మన్యం నాయక్,ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గ నాయకులు కాలనీ నివాసులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాధాపూర్ డివిజన్ కానమేట్‌లోని మొండి కుంట చెరువు వద్ద నాళాల పునరుద్ధరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ వర్షాల సమయంలో నీరు నిల్వవడం వల్ల వరదల సమస్యలపై స్థానిక కాలనీ సభ్యులు తమ ఆందోళనలు వ్యక్తం చేశారు.అనంతరం,డీ సిల్టింగ్, బండ్మరమ్మతులు, పునరుద్ధరణ,కాల్వల పునరుద్ధరణపై దృష్టి సాధించడం జరుగుతుందని కాలనీ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,రాజేష్,ప్రశాంత్,రాము,చౌదరి,కిషోర్,రవి,వర్మ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం



**కూకట్ పల్లి, ఆగస్ట్ 12 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మహిళా గ్రూపులను ఏకం చేసి వాటిని బలోపేతం చేసి ప్రత్యేక పథకాలను కేటాయించడం ద్వారా మహిళల్లో ఆర్థిక సాధికారత తీసుకురావాలని సీఎం దృడసంకల్పం అన్నారు. మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీరాజనోళ్ళ ఆధ్వర్యంలో మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీహేమదుర్గ భవన్లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు చేయబోయే బూత్ కమిటీల ఏర్పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపైన ఈ సమావేశంలో చర్చించారు. ఈ పథకాలన్నీ ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేది మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు గమనించాలని వాటిని పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి మహిళా కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని అయన సూచించారు. పార్టీ కోసం పని చేస్తూ పోతే పదవులు వాట%శీ%తట అవే వస్తాయని తద్వారా పార్టీలో తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. సోషల్ మీడియాలోనూ మహిళా కార్యకర్తలు యాక్టివ్ గా ఉండాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, రాష్ట్ర మహిళా ప్రధానకార్యదర్శి రజిత, రాష్ట్ర కార్యదర్శి రీనా, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, ఇతర మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులుదక్కేనా?

**బషీరాబాద్ ఆగస్టు 12 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకున్యాయం గౌరవం దక్కేనా అని మండలంలో వివిధ గ్రామాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ యువ నాయకులు ఈ విధంగా చర్చించుకుంటున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ వారికి నామినేట్ పదవులు ఇస్తామన్నారు భరోసా కల్పించారు. సామాజిక న్యాయంకూడా సముచితస్థానం ఉంటుంద అన్నారు, బషీరాబాద్ మండలంలో అది ఎక్కడ జరగడంలేదని నిక్కసైన కాంగ్రెస్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కటం లేదని.నామినేటెడ్ పదవుల విషయంలో కాంగ్రెస్ పార్టీకి కష్ట కాలంలో కాంగ్రెస్ జెండా మోసిన సీనియర్ నాయకులకు అవకాశం దక్కలేదని మండల కాంగ్రెస్ పార్టీ యువనాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భారీ వర్షాలుతో అప్రమత్తంగా వుండాలి: మీర్ తాహేర్ అలీ



**పరిగి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** రానున్న మూడు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ అన్నారు. పురాతన ఇళ్లలో నివాసం ఉండవద్దని చెరువులు, కుంటల వద్దకు చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. విద్యుత్ స్తంభాలు ముట్టుకోవద్దని అన్నారు. కొడంగల్ చౌరస్తా దగ్గర మంగళవారం భారీ చెట్టు నేలకోరినగిన సంఘటన జరగడంతో చెట్ల దగ్గర కూడ నిలబడి నప్పుడు జాగ్రత్తగా వుండాలని అన్నారు. అదేవిధంగా ఇంటి పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలని, వర్షాకాలం లో విష జ్వరాలు సంభవించే అవకాశం వున్నందున ఈగలు దోమలు ప్రబల కుండ జాగ్రత్తగలు తిసుకోవాలని సూచించారు.

## తులసి నగర్ లో స్థానిక సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 12 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తులసి నగర్ లో వరద నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్న విషయం తెలుసుకున్నా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం, జల మండలి అధికారులతో కలిసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊట నీరు పొంగి డ్రైనేజీ లైన్ గుండా రోడ్లపైకి ప్రవహించడంతో నీరుతో పాటు మట్టి కూడా రోడ్డుపైకి వచ్చి కాలనీ వాసులకు సమస్య ఏర్పడిందని అన్నారు. వెంటనే వరద నీటి ప్రవాహాన్ని, రోడ్డుపై ఉన్న మట్టిని కూడా తొలగించి శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. ఇప్పుడున్న డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండి నివాసాలు పెరగడంతో నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుందని, తొందరలో పెద్ద లైన్ నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, సమ్మారెడ్డి, మల్లేష్ గౌడ్, రమేష్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో

# డిఆర్ఐ అధికారుల తనిఖీలు

### బ్యాంకాక్ నుండి వచ్చిన మహిళ అరెస్ట్

### మహిళ వద్ద నుండి 13.3 కోట్ల విలువ చేసే 13.3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం

**రాజేంద్రనగర్, ఆగష్టు 12 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తున్న మహిళ డిఆర్ఐ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో చోటు చేసుకుంది.

డిఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి శంషాబాద్





విమానాశ్రయంలో పక్క సమాచారంతో డిఆర్ఐ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్న బ్యాంకాక్ నుంచి వచ్చిన ఒక మహిళ పై అనుమానం వచ్చి మహిళను క్షుణ్ణంగా తనిఖీలు చేసి, మహిళ వద్ద ఉన్న లగేజీ బ్యాగును స్కానింగ్ చేయడంతో అందులో మత్తు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. మహిళను అదుపులోకి తీసుకొని లగేజీ బ్యాగులో 20 ప్యాకెట్లను ఆకుపచ్చ రంగు ముద్దలాంటి పదార్థం కనిపించింది దానిని పూర్తిస్థాయిలో పరిశీలించగా హైడ్రోపోనిక్ గంజాయిగా అధికారులు గుర్తించారు. మహిళ వద్ద నుండి 13.3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు మహిళా వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో 13.3 కోట్లు ఉంటుందని డిఆర్ఏ అధికారులు అంచనా వేశారు. మహిళను అరెస్టు చేసి నార్కోటెక్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ చట్టం 1985 నిబంధనల కింద కేసు నమోదు చేసి నిందితురాల్ని జ్యుడీషియల్ కస్టానికి తరలించారు.

## బిజెపి నాయకుల రెస్ట్




**కోడంగల్ ఆగస్టు 12 ప్రజా జ్యోతి న్యూస్ :** పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికై తరలి తరలి వెళ్ళడానికి వెళ్తున్న క్రమంలో పోలీసులు కోడంగల్ మండల బిజెపి యువ నాయకుడు కరాటే శ్రీనివాస్ చిట్లపల్లి గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షుడు రమేష్, మరియు నర్సింహులు లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం కరాటే శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం సరైన చర్య కాదని అరెస్టులు చేసినంత మాత్రాన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం ఆగదని ఎట్టి పరిస్థితుల్లో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

## కామిక్ కాన్ ఇండియా 2025-26 కు సిద్ధమైన హైదరాబాద్

### ప్రపంచం నలుమూలల నుంచి హాజరు కానున్న అతిథులు



హైదరాబాద్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) : భారత దేశపు అతిపెద్ద పాప్ కల్చర్ వేడుక అయిన కామిక్ కాన్ ఇండియా తన 13వ ఎడిషన్, 2025-26 సీజన్‌ను ప్రారంభించడానికి సిద్ధమైనట్లు కామిక్ కాన్ ఇండియా సీఈవో షెఫాలీ జాన్సన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నోడ్ విన్ గేమింగ్ కో-ఫౌండర్, ఎండీ అక్షత్ రాతీ తో కలసి వారు మాట్లాడుతూ ఈ సీజన్ అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుందని తెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పాప్ కల్చర్ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్ నగరం ఈ సీజన్‌కు ఆతిథ్యం ఇవ్వనుందని తెలిపారు. ఇందులో కామిక్స్, కాస్‌ప్లే, గేమింగ్, సినిమాలు, టీవీ షోలు, యానిమే, ఇతర పాప్ కల్చర్ అంశాలను ఒకేచోట చేర్చి అభిమానులను అలరిస్తారని తెలిపారు. నగరంలో 2024లో జరిగిన కామిక్ కాన్‌కు 40 వేల మందికి పైగా అభిమానులు హాజరయ్యారని గుర్తు చేశారు. ఈ ఈవెంట్ టికెట్లు అందుబాటులో ఉంచామని, మరిన్ని వివరాల కోసం కామిక్ కాన్ ఇండియా అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలన్నారు.

## టిప్పర్ లారీ ఢీ ఒకరి మృతి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి: హయత్ నగర్ నుండి వనస్థలిపురం వస్తుండగా సోమవారం రాత్రి సమయంలో 11 గంటలకు సూదుల వెంకట అరుణ్, తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు:35, కులము: నాయుడు, వృత్తి పేయింటర్ గా పని చేస్తున్నాడు నివాసం:4-7-413/2, ప్లాట్ నెంబర్.93, రాఘవేంద్ర నగర్, హయత్ నగర్, మరియు అతని స్నేహితుడు అయిన దంతూరి అజయ్, తండ్రి స్వామి, ఇద్దరు కలిసి %ాూా 39 ాూ% 5969 గల బైక్ పైన అరుణ్ బైక్ నడుపుతూ, అజయ్ వెనకాల కూర్చొని ఉండగా హయత్ నగర్ నుండి వనస్థలిపురం వస్తుండగా మార్గమధ్యలో హై కోర్టు కాలనీ కమాన్ ఎదురుగా రోడ్డు పైన పార్కింగ్ చేసిన %ూా07 ఖచీ% 5269 నెంబర్ గల టిప్పర్ లారీకి గుద్దుకోవడంతో సూదుల వెంకట అరుణ్ అక్కడికక్కడే మృతి చెందినాడు. మరియు వెనకాల కూర్చున్న అజయ్ కు రక్తగాయాలు తగిలినాయి. మృతుని భార్య సూదుల వెంకట రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించినారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా

# అప్రమత్తంగా ఉండాలి

### వికారాబాద్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్




వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 12(ప్రజా జ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండ క్షేత్ర స్థాయి లో అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా స్పెషల్ అధికారి సి ఇ ఓ సెర్ఫ్ దివ్యా దేవరాజన్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అడికారులందరి తో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నిరంతర వర్షాల దృష్ట్యా భారి వర్షాలు వస్తే అత్యవసర సమయాలలో అందరు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ సమన్వయము తో ముందుకెళ్లాలని అన్నారు. ఓవర్ ఫ్లో అవుతున్న చెరువులు,వాగులలో ప్రజలు వరద ప్రవాహాలు ఎక్కువగా ఉన్న చోట జాగ్రతలు పాటించాలని తెలిపారు. జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో చెరువులు కుంటలు వాగులు పొంగి పొర్లాటంతో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. వాగులు వంతెనల వద్ద ప్రమాదము పొంచి ఉన్న వాటి దగ్గరకు వెళ్లనీయకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, అధికారులను ఆదేశించారు. జిల్లాలో గల పాఠశాలల్లో రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలల్లో వసతి గృహాలలో పైకప్పు నుండి వర్షం



కారణంగా నీరు వచ్చినట్టయితే అధికారులు గమనించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, పాత బడిన బవనాలను గుర్తించి ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరుగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటూ మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి రోగాలు ప్రబలకుండా వైద్య అధికారులు అందుబాటులో ఉండి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకొని అంటువ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వైద్య అధికారులకు ఆదేశించారు. ఆరోగ్యపరంగా వైద్య సిబ్బందిని అందుబాటులో ఉండి మలేరియా వంటి జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త లు తీసుకోవాలని, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పట్టణాలలో, గ్రామాలలో శానిటేషన్, బ్లీచింగ్ చేయడం మున్సిపల్ కమిషనర్లు, ఏం పి డి ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారిగా అధికారులు వర్షాల కారణంగా జిల్లాలో చేస్తున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విడియో కాన్ఫరెన్సు హాలు నుండి అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ

### అర్హులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్ పల్లి, ఆగస్ట్ 12 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి పాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ కి చెందిన పొద్దుటూరి నాగమణి కి భర్త రాధాకృష్ణ 65,000/-రూపాయల చెక్కు, మూసాపేట్ కి చెందిన టీ కే రాజా టి. కుప్పు స్వామి 60,000/- రూపాయల చెక్కు, బాలనగర్ కి చెందిన గుంపు వాసుదేవరావు తండ్రి లక్ష్మీనారాయణ కి 60,000/- రూపాయల చెక్కు, బాలనగర్ కి చెందిన జుబేదా బేగం భార్య మొహమ్మద్ చాంద్ కి 47,500/- రూపాయల చెక్కులు మంజూరైనవి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 2,32,500/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గోపాల్ చౌదరి, కర్కే నాగరాజ్, సలీం, సోను ,శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మిగిలింది రెండు రోజులే

**14తో ముగియనున్న పీఏసీఎస్ పదవీ కాలం,**

**రెండోసారి రెన్యూవల్ కోసం ఎదురు చూపులు,**

**స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయమే కీలకం,**

**పీఏసీఎస్,పాలకవర్గాల్లో తీవ్ర ఉత్కంఠ,**






**ధారూర్ ఆగస్ట్ 12(ప్రజా జ్యోతి )** ప్రాథమిక సహకార సంఘాలు పీఏసీఎస్ పాలకవర్గాల పదవీ కాలం ఆగస్టు 14తో ముగియనుంది.ఇంకా మరో రొండు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. దీంతో పీఏసీఎస్,పాలకవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ ప్ర భుత్వ హయాంలో నియమించిన పాలకవర్గాలే ఇంకా కొనసాగుతు న్నాయి.ధారూర్ మండలంలో 02 ప్రాథమిక సహకార సంఘంలో 24 మంది డైరెక్టర్లు చైర్మన్ లు 02 కొనసాగుత ున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్ పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించింది.ఈ గడువు సమయం కూడా ఆగస్టు 14వ తేదీతో ముగిసిపోనుంది.

**- ప్రభుత్వ నిర్ణయమ కీలకం,**

పీఏసీఎస్ పదవీ కాలం పొడిగింపు విషయంలో ప్రభుత్వ నిర్ణయమే కీలకంగా మారునుంది.ఆగస్టు 14 లోపు గడువు సమయం పొడిగింపుపై ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.లేకపోతే ఆగస్టు 15 నుంచి పీఏసీఎస్ పాలకవర్గాలు పూర్తిగా రద్దయ్యే అవకాశం ఉంది. మొదట 2020 ఫిబ్రవరి 15న పీఏసీఎస్ కు ఎన్నికలు జరిగాయి.దీంతో 2025 ఫిబ్రవరి15తో ఐదేళ్ల పదవీకాలం ముగిసిపోయింది .రాష్ట్ర ప్రభత్వం కొత్తగా అధికారంలోకి రావడం వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం సాధ్యపడదని భావించి మరో ఆరు నెలల పాటు గడువు సమయాన్ని పొడిగించింది. దీంతో ఈ నెల 14తో ఈ గడువు సమయం కూడా ముగిసిపోనుంది.రెండోసారి పొడిగింపు లేకపోతే చైర్మన్లు, డైరెక్టర్ల తమ పదవులు కోల్పోనున్నారు.రెండోసారి రెన్యూవల్ కోసం ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతం సర్పంచ్ లు జడ్పీటీసీ,ఎంపీటీసీలు ఎవరు లేకపోవడంతో పీఏసీఎస్ చైర్మన్లకు ప్రొటోకాల్ ఉండడంతో ఈ పదవులకు ప్రాధాన్యం ఏర్పడింది.మరోసారి గడువు సమయాన్ని పొడిగించాలని ప్రభుత్వంపై రాష్ట్ర స్థాయిలో ఒత్తిళ్లు తెస్తున్నారు.ప్రభుత్వం కూడా సీఏసీఎస్ పదవీ కాలాన్ని పొడిగించేందుకు అవకాశం ఉందన్న అభిప్రాయాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.ఎందుకంటే త్వరలోనే స్థానికసంస్థల ఎన్నికలు జరగనున్నాయి.హైకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది.ఎన్నికలకు ముందు సొసైటీలను రద్దుచేస్తే స్థానిక ఎన్నికలపై కొంత ప్రభావం పడే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈక్రమంలో ప్రభుత్వం గడువు పొడిగించేందుకు అవకాశం ఎక్కువగా ఉందంటున్నా రు.ఏది ఏమైనప్పటికీ ఈనెల 14తో గడువు ముగుస్తుండడంతో ప్రభుత్వ నిర్ణయం కీలకంగా మారనుంది.

**- రైతులు ఇబ్బందులు పడకుండా పాలకవర్గాన్ని కొనసాగించాలి.**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఎండి.యునుస్ ఇబ్రహీం,

ఈనెల 14తో పిఏసీఎస్ పాలకవర్గం పదవి కాలం ముగుస్తుండడంతో ప్రభుత్వం మరో 3 లేదా 6 నెలల పాటు పాలకవర్గాన్ని పొడిగించాలని గ్రామాలలో ఇప్పటికే సర్పంచులు లేక స్పెషలాఫీసర్ లతో ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని పిఏసీఎస్ పాలకవర్గం ఉంటేనే రైతులకు సహాయ సహకారాలు అందుతాయని సరియైన సమయంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సరియైన నిర్ణయం తీసుకుంటారని ఆయన అన్నారు.

## డి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లో శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 12(ప్రజా జ్యోతి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ,డి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లో శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన బోనాల పండుగలో లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గోని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.. వీఅనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారికి హారతి సమర్పించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్  మాట్లాడుతూ..డి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లోని శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవంలో భాగంగా బోనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు..

అమ్మవార్ల ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని కోరారు..



ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్ సాయి యాదవ్, వీరేశం యాదవ్, కృష్ణ, కృష్ణ, లింగం గౌడ్, ఆనంద్, సాయి, అశోక్, శ్రీను, జనార్ధన్  పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఫలితాలను ప్రకటించిన రెమీడియం లైఫ్ కేర్ లిమిటెడ్

REMEDIUM LIFECARE

**హైదరాబాద్, ఆగస్ట్ 12 (ప్రజా జ్యోతి) :** ఫార్మాస్యూటికల్ సప్లై చైన్, స్పెషాలిటీ కెమికల్స్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ గత జూన్ 30 ముగిసిన త్రైమాసికానికి తన ఆర్థిక ఫలితాలను మంగళవారం ప్రకటించింది. ఈ సందర్భంగా రెమీడియం లైఫ్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ మాట్లాడుతూ కంపెనీ రూ.464.88 లక్షల పన్ను తర్వాత లాభం(పిఎటి)ని నివేదించిందని తెలిపారు. ఇది గత మార్చి 31తో ముగిసిన మునుపటి త్రైమాసికంలో నమోదైన రూ.204.60 లక్షల నష్టం నుండి గణనీయమైన మెరుగుదల అన్నారు. ముఖ్యంగా క్యూ-1 పిఎటి ఇప్పటికే మొత్తం 2025 ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ మొత్తం పిఎటిని అధిగమించినట్లు తెలిపారు. ఇది రూ.212.94 లక్షలుగా ఉందని, బలమైన కార్యాచరణతో పాటు లాభదాయకతలో పుంజుకున్నట్లు తెలిపారు.

## 51శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసిన కెప్టెన్ పాలీప్లాస్ట్

captain ®

**సోమాజిగూడ,ఆగస్టు12(ప్రజాజ్యోతి) :** కెప్టెన్ పాలీప్లాస్ట్ లిమిటెడ్, సూక్ష్మ నీటిపారుదల పరిష్కారాల యొక్క ప్రముఖ తయారీదారు మరియు ఎగుమతిదారులలో ఒకటి, మరియు అభివృద్ధి చెందుతున్న సోలార్ ఈపిసి విభాగంలో దాని కార్యకలాపాలను వైవిధ్యపరిచిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీటిడిఏ మార్జిన్‌లలో విస్తరణతో పాటు 7శాతం వార్షిక ఆదాయ వృద్ధిని నమోదు చేసామన్నారు. దీని ఫలితంగా 51శాతం స్వతంత్ర నికర లాభ వృద్ధి జరిగిందన్నారు. పిఎం కుసుమ్ పథకం యొక్క కాంపోనెంట్ బి కింద సౌర పంపుల సరఫరా కోసం మా ఎంప్యానెల్‌మెంట్ ఇటీవలి వ్యాపార నవీకరణలో ఒకటి. ఇది సౌర పంపుల విభాగంలో మా ఉనికిని బలపరుస్తుంది మరియు స్థిరమైన, నీటి సమర్థవంతమైన పరిష్కారాలతో రైతులను శక్తివంతం చేయాలనే మా లక్ష్యానికి మద్దతు ఇస్తుందన్నారు. బలమైన పైప్‌లైన్, విస్తరిస్తున్న ఉనికి మరియు ఆవిష్కరణ మరియు అమలుపై స్పష్టమైన దృష్టితో సిద్ధంగా ఉన్నామన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**ఘనంగా మహంకాళి ఆలయ వార్షికోత్సవం.**




**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 12 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు మహాత్మనగర్ లోని మహంకాళి ఆలయ16వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు.వార్షికోత్సవ కార్యక్ర మానికి బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అంద జేశారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు.అదేవిదంగా 6వ వార్డు మహాత్మనగర్ బస్తీలో మంగళవారం ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కాలనీలు,బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తు మందులు అందజేస్తుందని అన్నారు.ప్రతిఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.సీజన్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,రాజు,ప్రేమ్ బస్తివాసులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 12 (ప్రజాజ్యోతి)**సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు మహాత్మనగర్ లోని మహంకాళి ఆలయ16వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు.వార్షికోత్సవ కార్యక్రమానికి 6వ వార్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు.వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.6వ వార్డు మహాత్మనగర్ బస్తీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు.కాలనీలు,బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తు అందజేస్తున్న మందులను ప్రతిఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బస్తివాసులు పాల్గొన్నారు.

# దేశం కోసం త్యాగాలు చేసిన సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలి







**జాతీయ పతకాలతో పెద్ద ఎత్తున జై జవాన్ నినాదాలు చేస్తు ర్యాలీ**

**బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి**

**మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్జి అందెల శ్రీరాములు యాదవ్**

**రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్**

**మహేశ్వరం, ఆగస్టు 12,(ప్రజా జ్యోతి)** దేశం కోసం త్యాగాలు చేసిన సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలని బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి,మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. తిరంగా ర్యాలీ కార్యక్రమం కందుకూరు మండలం కేంద్రంలో బీజేవైఎం యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది .మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో జాతీయ పతకాలతో పెద్ద ఎత్తున జై జవాన్ నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్జి అందెల శ్రీరాములు యాదవ్ విద్యార్థులను యువతను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం కోసం త్యాగాలు చేసిన సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలని అపరేషన్ సింధూర్ లో మన సైనికులు పాకిస్థాన్ లోని ఉగ్రవాదులను హతం చేయడం మన దేశ శక్తి సామర్థ్యాలు పెంచాయి అని ప్రపంచ వ్యాప్తంగా మన సైనికుల సామర్థ్యాలు తెలిసాయని ప్రతి విద్యార్థి యువత దేశ భక్తి పెంచుకోవాలని ఇంటికిఒక సైనికుడు తయారు కావాలని భవిష్యత్తులో మన దేశం నంబర్ వన్ గా నిలుస్తుందని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనేగాని అశోక్ గౌడ్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మంద పాండు, ఎంపీటీసీ బక్క మల్లేష్, సుధాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఢిల్లీ అనిల్, తాళ్ల నరేందర్, అరుణ్, రవీందర్, శ్రీశైలం, లెక్చరర్స్ రఘురాం రెడ్డి జోనేష్ సంతోష్ సురేశ్ పాల్గొన్నారు.

# విస్తృత శ్రేణి క్రాఫ్ట్ పేపర్‌ను అందిస్తున్న బంగంగా పేపర్

BANGANGA PAPER INDUSTRIES LIMITED

**ఖైరతాబాద్,ఆగస్టు12(ప్రజాజ్యోతి) :** విభిన్న శ్రేణి క్రాఫ్ట్ పేపర్ తయారీదారు మరియు సరఫరాదారుల్లో ఒకటైన బంగంగా పేపర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మొదటి త్రైమాసిక ఆర్థిక సంవత్సర 26 ఫలితాలను ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎబిటిడిఏ మార్జిన్ 7.42శాతంగా నివేదించబడిందని అన్నారు. బంగంగా పేపర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వివిధ రకాల క్రాఫ్ట్ పేపర్‌ల యొక్క ప్రముఖ తయారీదారులు మరియు సరఫరాదారులలో ఒకటిగా ఉందన్నారు. నాసిక్‌లోని దిండోరిలో ఉన్న ఈ కంపెనీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ బంగంగా పేపర్ మిల్స్, 10,000 చదరపు మీటర్లకు పైగా విస్తరించి ఉన్న అత్యాధునిక సౌకర్యాన్ని నిర్వహిస్తోంది. రోజుకు 100 మెట్రిక్ టన్నులకు పైగా వ్యవస్థాపించిన ఉత్పత్తి సామర్థ్యంతో, ఈ సౌకర్యం వివిధ రకాల జిఎస్ఎం శ్రేణులతో కూడిన ముడతలు పెట్టిన కాగితాలను ఉత్పత్తి చేస్తుందన్నారు. వీటిని పేపర్ బ్యాగులు, పేపర్ కోన్‌లు, బోర్డులు మరియు ముడతలు పెట్టిన పెట్టెల తయారీలో మరింతగా ఉపయోగిస్తారు. అదనంగా, ఇది విస్తృత శ్రేణి క్రాఫ్ట్ పేపర్‌ను తయారు చేస్తుంది, ఇది వివిధ జిఎస్ఎం శ్రేణులలో కూడా లభిస్తుందన్నారు.

# ఘనంగా కార్మిక నాయకుడి జన్మదిన వేడుకలు

**తోటి కార్మికుల సమక్షంలో జన్మదిన వేడుకలు**



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 12(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలమడుగు రాజేందర్, ఇడపాక వీరస్వామి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అల్వాల రమేష్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వారి మిత్రబృందం దౌపాటి మల్లేష్ జన్మదిన వేడుకలను తోటి కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత15 సంవత్సరాలగా కార్మిక సంఘం నాయకునిగా రాణిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలతో కార్మికుల ఐక్యతకు ఎంతగానో కృషి చేస్తూ తోటి కార్మికులకు ఎలాంటి ఆపద సమయంలో నిలుస్తూ కార్మికుల సంక్షేమానికి నిరంతరం తన వంతు కృషి చేస్తూ ఎలాంటి కల్మషం లేకుండా ప్రజా సమస్యలపై పోరాడుతూ తన కర్తవ్యం గా వృతిని కాపాడుకుంటూ నిక్కసు నిజాయితీగా ప్రజా సమస్యలను వెలికి తీయడంలో పేరుపొందిన దౌపాటి మల్లేష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్లు మైలపాక అంజి, అందే మల్లేష్, కోశాధికారి ముత్తయ్య, చిరంజీవి, చెవిటి వెంకన్న, ఏ మల్లయ్య, బందెల రవి, గాలి చంద్రమౌళి, తిరుమలయ్య, ఆది, దేవా లు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు స్వాహా చేసిన వారిని అరెస్టు చేయాల్సిందే

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

మహిళా సంఘాల్లో ఫోర్జరీ సంతకాలతో డబ్బులు స్వాహా

న్యాయం జరగాలంటూ బ్యాంకు వద్ద మహిళల ఆందోళన

రూ. కోటి వరకు స్వాహా చేశారని మహిళల ఆరోపణలు





యాచారం, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): ఓ చోట మహిళా సంఘాల్లో డబ్బులు స్వాహా చేసిన సంఘటన మరువక ముందే మరో చోట మహిళా సంఘాల్లో డబ్బులు స్వాహా అయినట్లు మహిళలు వెల్లడించారు. బుక్ కీపర్ గడల వరలక్ష్మి, బ్యాంక్ మేనేజర్ సంతకాలు ఫోర్జరీ చేసి మహిళా సంఘాల సభ్యుల డబ్బులు కాజేశారని ఆరోపిస్తూ మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులు మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే చౌదరిపల్లి గ్రామానికి చెందిన దాదాపు 35 మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ సంతకాలను ఫోర్జరీ చేసి దాదాపు రూ. కోటి వరకు స్వాహా చేశారంటూ తమకు న్యాయం చేయాలంటూ బ్యాంకు సేవలను అడ్డుకుంటూ అధికారుల వద్ద నిరసన వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా ప్రతినెలా డబ్బులు కడుతున్నామని అయినా తీసుకున్న అప్పు చివరి వరకు కట్టిన ఇంకా అప్పు తీర్చ లేదంటూ బ్యాంకు అధికారులు నోటీసులు పంపుతున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు తాము చెల్లించిన డబ్బులకు గాను ఇచ్చిన రసీదులపై ముద్ర లేదని వాపోయారు. ఆందోళన చేస్తున్న మహిళలను ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి బ్యాంక్ వద్దకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలు కలిసి కూడబెట్టిన సొమ్ము స్వాహా జరగడానికి వీలులేదని స్వాహా చేసినవారి విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలని సీఐ నందీశ్వర్ రెడ్డిని ఆదేశించారు. బ్యాంక్ మేనేజర్ లేకపోవడంతో ఇన్చార్జి బ్యాంక్ మేనేజర్, వివికే వరలక్ష్మిని అరెస్టు చేసి స్వాహా చేసిన సొమ్ము విషయంలో విచారించాలన్నారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. డబ్బులు కాజేసిన వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని మహిళలంతా కోరారు.

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి సిపిఎం నాయకుల వినతి

నిషేధిత జాబితా నుంచి రైతుల పేర్లను తొలగించాలి

రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా



యాచారం, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ శంకుస్థాపనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మేడిపల్లిలో సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ ఆధ్వర్యంలో ఆ నాయకులు వినతి అందజేశారు. అనంతరం నరసింహా మాట్లాడారు. ఫార్మాసిటీ నిషేధిత జాబితా నుంచి రైతుల పేర్లను తొలగించి తద్వారా ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు రైతు భరోసా రైతు బీమా సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. నక్కర్త రెవెన్యూలో ఉన్న గ్రామకంఠం భూమిలో ఇళ్ల స్థలాలు లేని అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. నక్కర్త ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేసి నిధులు కేటాయించాలని కోరారు. త్వరలో కోరినవన్నీ మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గడ్డం కుమార్, ఎండి జహంగీర్, గడ్డం యాదగిరి తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.


## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఘట్టాన్ని దర్శించుకున్న మాజీ మంత్రులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య

మంత్రులకు ఘన స్వాగతం పలికిన

బైకన్ కుటుంబ సభ్యులు బైకన్ భూలక్ష్మి వెంకటేష్ యాదవ్





మహేశ్వరం, ఆగస్టు 12, (ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ 42 వార్షికోత్సవ సందర్భంగా రావిరాల గ్రామానికి చెందిన బైకన్ భూలక్ష్మి వెంకటేష్ యాదవ్ ఇంటి నుండి శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఘట్టాన్ని ఊరేగింపుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బైకన్ కుటుంబ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మంత్రులు పాల్గొన్నారు. మంత్రులకు బైకన్ కుటుంబ సభ్యులు భూలక్ష్మి వెంకటేష్ యాదవ్, సదానంద్ యాదవ్, అనిల్ యాదవ్ ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం మంత్రులు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఘట్టాన్ని దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రజలందరికీ అంతా మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బైకన్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు..!



నందిగామ, ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, కొత్తూరు వీరమోని దేవేందర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, మాజీ సర్పంచ్ కృష్ణ, తుమ్మల నరసింహ, రాములు, కృష్ణ కేక్ కట్ చేసి శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చందానగర్ జ్యువెలరీ షాపులో చోరీ

ఆరుగురు దుండగులు షాప్ లోకి చొరబడి కాల్పులు






శేరిలింగంపల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ లో ఆరుగురు దుండగులు షాపులోకి చొరబడి మొదట సీసీ కెమెరాల పై కాల్పులు జరిపి అడ్డుకున్న డిప్యూటీ మేనేజర్ కాళ్లపై కాల్పులు జరిపారు. మేనేజర్ కాలికి గాయమైనందున పోలీసులు ఆసుపత్రికి తరలించారు.వారురెండు రౌండ్లపాటు కాల్పులు చేసిన దుండగులు సీసీ కెమెరాలపై ఫైర్,డిప్యూటీ మేనేజర్ కాళ్లపై కాల్పులు జరిపారు. సైబరాబాద్ సీపీ మహంతి తెలిపిన వివరాల ప్రకారం... ఆరుగురు దుండగులు బైకులపై వచ్చి ఉదయం 10:30 ప్రాంతంలో షాపు తెరవడంతో రెండు రౌండ్లు కాల్పులు జరిపి సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసి బంగారు ఆభరణాలు ఉన్న కౌంటర్లను వారు తెరువలేకపోయారని, వెండి ఆభరణాలు ఉన్న కౌంటర్లను ధ్వంసం చేసి వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారని సిపి మహంతి తెలిపారు.

సిల్వర్ ఇంకా ఎంత పోయింది అన్న క్లారిటీ రాలేదని ఆయన అన్నారు. వారు సంగారెడ్డి, వికారాబాద్ వైపు పారిపోయారని వారు తెలిపారు. జిల్లాల సరిహద్దులను అలర్ట్ చేసి,10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అన్ని సరిహద్దులను అలర్ట్ చేశామని అన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.

తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 12 (ప్రజా జ్యోతి) బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ బోయిన్‌పల్లి అంజయ్య నగర్ సమీపంలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు బోయినపల్లి సిఐ తిరుపతి రాజు,ఎస్ఐ శివశంకర్ లు తెలిపారు.నిందితులైన సాహు సోను,బండారి రవితేజ లు 1కిలో77గ్రాముల గంజాయి హాష్ ఆయిల్‌ను తీసుకెళ్తున్నట్లు గుర్తించారు.వారి వద్ద 900గ్రాముల ఒక ప్యాకెట్ లభించగా మొత్తం 870గ్రాములతో ఉన్న175చిన్న సీసాలు ఉన్నాయని తెలిపారు.వీరిద్దరికీ గతంలో గంజాయి సరఫరా నేర చరిత్ర ఉందని,స్వాధీనం చేసుకున్న సామాగ్రి,అరెస్టు చేసిన వ్యక్తులను చట్టపరమైన చర్యల నిమిత్తం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.గిరి,రాజేష్ అనే మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు

# ఆధునిక వైద్య సాంకేతికతతో రోగులకు ఉత్తమ చికిత్స

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు**

**ఉదయ్ ఓమ్నిలో అత్యాధునిక రోబోటిక్ వ్యవస్థ ప్రారంభం**

**ఆర్థోపెడిక్ వైద్యంలో ఇది ఒక విప్లవం**

**దక్షిణాదిలో అత్యాధునిక రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సేవలు**

**రోగి కేంద్రీకృత ఆర్థోపెడిక్ సేవలకు నాంది**




**శేరిలింగంపల్లి,ఆగస్టు12 (ప్రజాజ్యోతి):** ఆధునిక వైద్య సాంకేతికతతో రోగులకు ఉత్తమ చికిత్స అందించవచ్చని,త్వరగా కోలుకోవడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు తెలిపారు. దక్షిణాదిలో ఆర్థోపెడిక్స్, ట్రామా కేర్‌లో ఉదయ్ ఓమ్ని ఎంతో పేరుగాంచింది. అబిడ్స్ చాపెల్ రోడ్డులో ఉన్న ఉదయ్ ఓమ్ని హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక మిస్సో రోబోటిక్ వ్యవస్థ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇది దక్షిణ భారతదేశంలో అత్యంత కచ్చితత్వంతో కూడిన మొదటి ఆర్థోపెడిక్ వ్యవస్థగా చెప్పవచ్చు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉదయ్ ఓమ్ని హాస్పిటల్ తెలంగాణకు ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలను తీసుకురావడంలో ముందంజలో ఉందన్నారు. ఇక్కడ రోబోటిక్ సర్జరీ ప్రారంభించడం వల్ల ఎంతో మంది రోగులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.ఈ ప్రాంతంలో ఆర్థోపెడిక్ సంరక్షణ ప్రమాణాలు మరింత పెరుగుతాయన్నారు. సాంకేతికత మానవ జీవితాల్లో సానుకూల మార్పునకు శక్తివంతమైన ప్రేరణగా మారిందన్నారు.ఆధునిక ఆవిష్కరణలతో వైద్య రంగంలో జరిగిన మార్పులు అద్భుతమైనవన్నారు. శస్త్రచికిత్స తర్వాత కలిగే ఇబ్బందుల నుంచి బయటపడిన రోగుల ఆనం దాన్ని మాటల్లో చెప్పలేమన్నారు. నైపుణ్యం కలిగిన వైద్యుడి చేతుల్లో జీవితాన్ని మార్చే శక్తి ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రోబోటిక్ సర్జరీలు ఏటా 15 శాతం వృద్ధి చెందుతు న్నాయని చెప్పారు. 2030 నాటికి మార్కెట్ 18 బిలియన్లకల డాలర్లకు చేరుకుం టుందని అంచనా ఉందన్నారు. భారతదేశంలో ఈ వృద్ధి మరింత వేగంగా ఏటా 20 శాతంతో కొనసాగుతో ందన్నారు. ఇది రాబోయే కాలంలో ఉన్న అపారమైన అవకా శాలు, భవిష్యత్తు సామర్థ్యాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. పేదలకు ఉత్తమ వైద్య సేవలు అందించడానికి, ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఆధునిక వైద్య సాంకేతికతను ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఉదయ్ ఓమ్ని హాస్పిటల్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చీఫ్, డైరెక్టర్,




ఎఫ్ఆర్‌సీస్ (ట్రామా, ఆర్థో) యూకే డాక్టర్ ఉదయ్ ప్రకాశ్ మాట్లాడుతూ దక్షిణాదిలో ఆర్థోపెడిక్స్, ట్రామా కేర్‌లో ఉదయ్ ఓమ్ని యాభై ఏళ్లగా ఎంతో పేరు సంపాదించింది. శస్త్రచికిత్సలు చేయడంలో నాకు ముప్పై ఏళ్ల అనుభవం కలదన్నారు. ఈ మూడు దశాబ్దాలలో వేల మోకాలి, నడుమ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ అత్యాధునిక రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ విభాగంతో కచ్చితమైన సేవలు అందించవచ్చున్నారు. సంప్రదాయ జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలలో అత్యుత్తమ ఫలితాలు ఉన్నాయన్నారు.అయినా, కొన్ని పరిమితులు కలవన్నారు.

ఎంతటి నైపుణ్యం కలిగిన శస్త్రచికిత్స నిపుణులైనా ఎముకల అమరికలో స్వల్ప తేడాలు, గ్యాప్ బ్యాలెన్స్‌లో అసమానతలు, కట్‌లలో కచ్చితత్వ లోపం, అధిక కణజాల నష్టం వంటి సమస్యలు తలెత్తుతాయని చెప్పారు.ఇవి రోగి కదలిక సామర్థ్యం తగ్గిపోవడం, నిరంతర అసౌకర్యం, ఇంప్లాంట్ కాలం తగ్గిపోవడం వంటి సమస్యలకు దారి తీయవచ్చున్నారు.అధ్యయనాల ప్రకారం.. సరైన అమరిక, పటిష్టమైన ఫిక్సేషన్ వల్ల ఇంప్లాంట్ ఎక్కువ కాలం మన్నికగా ఉండే అవకాశాలు కలవన్నారు.

# మాలల అణిచివేత పట్ల రేవంత్ రెడ్డి వైఖరి మార్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ డిమాండ్

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసిన**

**రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డా మందాల భాస్కర్**

**మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్**

**మహేశ్వరం, ఆగస్టు 12,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో మాలలపై కక్షగట్టి విద్యా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానాల వ్యతిరే కంగా, తెలంగాణ రాష్ట్రం మాల సంఘాల జేఏసీ చైర్మన్ డా మందాల భాస్కర్ గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న) చైర్మన్ చెరుకు రాంచందర్ తెలంగాణ రాష్ట్ర మాల విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు మాదాసు రాహుల్ రావు, డాక్టర్ వీరస్వామి ఓయూ ఏఎంఎస్ఏ అధ్యక్షులు నామ సైదులు లతో కూడిన మాల సంఘాల ప్రతి నిధి బృందం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సీనియర్ టిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఈశ్వర్ ని కలిసి గ్రూప్ త్రీ లో ఉన్న మాల, మాల అనుబంధ కులాలకు రిజర్వేషన్లలో, రోస్టర్ విధానంలో జరిగిన అన్యాయం మీద చర్చిం చడం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ అధినాయకత్వంతో మాట్లాడి, మాల సామాజిక వర్గానికి రిజర్వేషన్ రెండు శాతం పెంచాలని, 20 లోపు రెండు రోస్టర్ పాయింట్స్ వచ్చే విధంగా మీ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ తో మాట్లాడాలని మాకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించడానికి కేసీఆర్ తో కలుస్తామని వారికి చెప్పడం జరిగింది. వారు కూడా గ్రూప్ 1 లో ఉన్న అత్యంత వెనుకబడిన 15 కులాలకు, గ్రూప్3లో ఉన్న 26 కులాలకు మాల సామాజిక వర్గం



నుంచి వచ్చిన నేను, న్యాయం జరిగే విధంగా, పార్టీలోని ఎమ్మెల్యేల తో, ఎంపీల తో మాట్లాడతామని తప్పకుండా కేసీఆర్ తో మాలలకు రోస్టర్ విధానం వల్ల జరుగుతున్న అన్యాయంపై చర్చిస్తామని తెలంగాణమాల సంఘాల జేఏసీ ,నాయకులకు కెసిఆర్ తో అపాయింట్మెంట్ కల్పిస్తానని మీకు న్యాయం జరిగే విధంగా బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తెస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హామీ ఇచ్చారు.

# సింగర్ సిద్ శ్రీరామ్ మొట్టమొదటి సింగింగ్ టూర్

**డిసెంబర్ 13న హైదరాబాద్ లో లైవ్ మ్యూజిక్**



**హిమాయత్ నగర్,ఆగస్టు12(ప్రజాజ్యోతి) :** ప్రముఖ గాయకుడు సిద్ శ్రీరామ్ ఈ సంవత్సరం నవంబర్, డిసెంబర్‌లలో తన మొట్టమొదటి మల్టీ సిటీ ఇండియన్ టూర్ తో తన అభిమానులను, సంగీత ప్రేమికులను మంత్రముగ్ధులను చేయనున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రేక్షకులకు తన పవర్ ప్యాక్డ్ ప్రదర్శనతో అలరించనున్నారని అన్నారు. ఫ్యాట్ ఏంజెల్ అండ్ జొమాటో డిస్ట్రిక్ట్ సమర్పిస్తున్న ఈ పర్యటన... సిద్ కళాత్మకతను దేశంలోని మూడు ప్రధాన నగరాలకు చేరుకోనుందని అన్నారు. సిద్ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ నవంబర్ 22న బెంగళూరు, నవంబర్ 29న చెన్నైతో పాటు ఇయర్ ఎండింగ్ సెలబ్రేషన్స్ ను తలపించేలా డిసెంబర్ 13న హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించనున్నారు. ప్రతి లైవ్ కన్సర్ట్ సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ పర్యటన సిద్ శ్రీరామ్ తమిళం, తెలుగు, కన్నడ మరియు మలయాళం వంటి విభిన్న భాషల్లో పాడిన హిట్ సాంగ్స్ తో హోరెత్తించనుంది. అంతే కాకుండా ఆయా నగరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్ ఇష్టపడే సెలెక్టివ్ పాటలతో సరికొత్తగా క్యూరేట్ చేస్తుందన్నారు. ఇందులో పరిమిత కాలంలో ఒకటి కొంటే మరొకటి ఉచితంగా పొందే ఆఫర్ ఉండటం విశేషం అని అన్నారు. ఈ కన్సర్ట్ లో 15 వేల మందికి పైగా హాజరవుతాయని అంచనా వేస్తున్నామని అన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా బాలానగర్ పోలీసుల శాంతి సమావేశం




**బాలానగర్, ఆగస్ట్ 12 (ప్రజా జ్యోతి) :** వినాయక చవితి నవరాత్రులు సమీపిస్తున్న వేళ శాంతి భద్రతల పరిరక్షణకు బాలానగర్ పోలీసులు సిద్ధమవుతున్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు భద్రతా ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈసారి నవరాత్రుల సందర్భంగా మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని, అన్ని కమిటీలను ముందుగానే అప్రమత్తం చేస్తూ సీఐ, డిఐ సక్రమ్ స్వయంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు అధ్యక్షతన ముందస్తు వినాయక చవితి శాంతి సమావేశం వివిధ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తోకలసి నిర్వహించారు. ఈ సమావేశంలో, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని, ముఖ్యంగా మండపాల నిర్వాహకులు పోలీసులతో సహకరించాలని సీఐ నర్సింహా రాజు కోరారు. ముఖ్యంగా మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పూర్తి సైజును పోలీసులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ అన్ని మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పనులను అనుభవజ్ఞులైన ఇంజినీర్లచే నిర్వహించాల్సిందిగా, షార్ట్ సర్క్యూట్ల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండపల వద్ద నూనె దీపాలు వెలిగించినపుడు ఎలాంటి ప్రమాదం జరగకుండా అవసరమైన ఏర్పాట్లు ఉంచాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం, డీజే సిస్టమ్‌లు వాడరాదని, తప్పనిసరిగా సీసీటీవి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం డిఐ సక్రమ్ మాట్లాడుతూ ప్రజలకు, మండపాల నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు అందరూ కలిసి శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని, మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలన్నారు. పోలీసులు పేర్కొన్న సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జలవిహార్, హెచ్ఎంటి పార్క్ సరిహద్దు గోడను వెంటనే పునర్ నిర్మించాలి



### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 12 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి పార్కు, జల వాయు విహార్ కాలనీ సరిహద్దు గోడ ప్రస్తుతం కురుస్తున్న భారీవర్షాలకు మరొక సారి కూలిపోయిందన్న సమాచారం మేరకు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, రెండు కాలనీ కమిటీ వారితో కలసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రెండు కాలనీల సరిహద్దు గోడలు కూలిపోయిన ందువలన అధికారులు సత్వరమే పనులు మొదలుపెట్టి మీరు కాలనీల వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు.

అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,

అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవం తమైన, అగ్రగామి డివిజన్ గా తీర్చిదిథుతామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ గర్ తిరంగా జాతీయ జెండా ర్యాలీ





**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 12 (ప్రజాజ్యోతి)** కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో స్థానిక మడ్ ఫోర్డ్ హాకీ క్రీడామైదానం సమీపంలో హర్ ఘర్ తిరంగా జాతీయ జెండా ర్యాలీ మంగళవారం కన్నుల పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు సివీలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మన దేశ జాతీయ పతాకం త్రివర్ణ పతాకం స్వాతంత్ర్యానికి, గౌరవానికి, దేశభక్తికి ప్రతీక అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ హర ఘర్ తిరంగా ఉద్యమం మనందరిలో దేశభక్తిని రేకెత్తించే గొప్ప కార్యక్రమం అన్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేలా మనల్ని ప్రోత్సహించే ఈ ఉద్యమం, దేశానికి మనం చెందిందిగా భావించే విధంగా రూపొందించబడిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు దేశ పతాకాన్ని తమ వ్యక్తిగత జీవితంలో భాగంగా గుర్తించడమే కాకుండా, జాతీయ గౌరవాన్ని పెంపొందించుకుంటారని, ఇలాంటి బృహత్తర కార్యక్రమం సామూహిక సంఘీభావం, మన భారతదేశాన్ని గొప్పగా నిలబెట్టే ప్రయత్నం అని అన్నారు. మన బాధ్యత త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా ఎగురవేస్తె కాదు, దాని వెనుక ఉన్న ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు త్యాగాలు గుర్తుచేసుకోవడం కూడా ముఖ్య బాధ్యత అని అన్నారు. భారత పౌరులంతా స్వాతంత్ర్య యోధుల పోరాటాన్ని, మన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని పిలుపునిచ్చారు. మనమంతా కలిసి హర ఘర్ తిరంగా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని, అంతేకాకుండా మన ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురుతు ఉండేలా కృషి చేయాలని, అది మన దేశంపై మన గౌరవాన్ని తెలియజేసే సంకేతం అని అన్నారు. యువతే మన దేశ భవిష్యత్తు అని యువత సన్మార్గంలో నడుచుకుంటు చెడు అలవాట్లను దూరంగా ఉంటు తమ ఉన్నత భవిష్యత్ లక్ష్యాల వైపు సాగాలన్నారు. నేటి యువత క్రమశిక్షణతో కష్టపడుతు ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యం అన్నారు. అనంతరం పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులుతో కలసి సుమారు 3కిలో మీటర్ ల వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ జాయింట్ సిఈఓ పల్లవి విజయవంషీ, బోర్డు సీనియర్ అధికారులు దేవేందర్, మహేందర్, ఉమాశంకర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరశురామ్, భానుక మల్లిఖార్జున్, స్పోక్స్ పర్సన్ బిఎన్ శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు ప్రతీక్ జైన్, శ్రవణ్, అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అంతరాయంలేని విద్యుత్ సరఫరానే లక్ష్యం

## టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్



**అమీర్ పేట్,ఆగస్టు12(ప్రజజ్యోతి) :** విద్యుత్ సరఫరాలో జీరో అంతరాయాలే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ (ఐఏఎస్) తెలిపారు. అందుకు తగ్గట్టుగానే ఎల్ టి నెట్వర్క్ స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ వరకు తనిఖీలు చేసి ఏవైనా లోపాలు ఉంటే చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని గతంలో సూపెరింటెండింగ్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో డైరెక్టర్ ఆపరేషన్స్ డా. నర్సింహులు తో కలిసి బంజారాహిల్స్ సర్కిల్ పరిధి మరియు అమీర్ పేట్ డివిజన్, ఎస్ఆర్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో అయన పర్యటించారు. ఈ నేపథ్యంలో మోతీ నగర్ సెక్షన్ లోని ఇందిరా నగర్ బస్తీ మరియు ఎస్ ఆర్ నగర్ సెక్షన్ లోని ఐజి పురం, ఇందిరా గాంధీ పురం బస్తీలలోని చిన్న చిన్న గల్లీల్లో కాలినడకన పర్యటిస్తూ అక్కడి వినియోగదారులతో మమేకమై మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అలాగే ఎల్



టి నెట్వర్క్ ను తనిఖీ చేసారు. ప్రమాదకరంగా వేలాడుతున్న స్టార్, ఇంటర్ నెట్ కేబుల్స్, విద్యుత్ తీగలు, జాయింట్లు వున్న కేబుల్స్ లను గుర్తించి వాటిని మార్చాలంటూ సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే సెక్షన్ అధికారులు (అసిస్టెంట్ ఇంజినీర్లు) ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి తమ విధినిర్వహణలో భాగంగా కార్యాచరణ మొదలు పెట్టాలని, ఏరియాల వారీగా ఎల్ టి నెట్వర్క్ లో పోల్ టు పోల్ తనిఖీలు చేయాలని ఏమైనా సమస్యలు ఉంటె సరిచేయాలని సూచించారు.

– ఇంజనీర్లు, సిబ్బంది కృషితో చాలావరకు సమస్యలు తగ్గాయి :

– విద్యుత్ ఇంజినీర్లు, సిబ్బంది చేస్తున్న నిరంతర కృషి వలన 33 కేవీ, 11 కేవీ నెట్వర్క్ లో చాలా వరకు సమస్యలు తగ్గాయని సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అన్నారు. వర్షాకాలంలో తో పాటు, పలు సందర్భాలలో వీచే ఈదురు గాలులు, భారీ వర్షం వలన చెట్లు, వాటి కొమ్మలు విరిగి స్తంభాల పై పడినప్పుడు విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పడుతున్నాయని, వాటిని సైతం అతి తక్కువ సమయంలో పరిష్కరిస్తున్నామని సీఎండీ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ పూర్తయ్యేవరకు తాను కూడా ప్రతి రోజువీలైనంతవరకు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తో పాటు, సంస్థ డైరెక్టర్ డా. నరసింహులు, చీఫ్ ఇంజినీర్ మెట్రో ప్రభాకర్, బంజారాహిల్స్ ఎస్ఈ కరుణాకర్ బాబు, గ్రీన్ ల్యాండ్స్ డిఈ భీమా నాయక్, ఏడీఈ లు వంశీ కృష్ణ, కిషోర్ కుమార్, ఏఈ లు రాజు, మౌనిక, ఎస్ఈ రాము లతో పాటు తదితర అధికారులు మరియు రెండు సబ్ డివిజన్ ల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# హాఫీస్ పెట్ గౌడ స్మశాన వాటికకు దారి లేక అవస్థలు





**హనుమాన్ యూత్ అధ్యక్షులు ఎన్ శేఖర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 109 డివిజన్ ఆఫీస్ పెట్ విలేజి( గ్రేవి యాడ్) స్మశాన వాటికకు వెళ్లే దారిలో గత రెండు సంవత్సరాలుగా ఓ కాంట్రాక్టర్ నత్తనడకన పనులు చేస్తూ,అక్కడ పూర్తి చేయాల్సిన పనులు పెండింగ్లోనే ఉండడంతో గ్రేవీ యార్డుకు వెళ్లాలన్న మధ్యలో రోడ్డు తెగిపోయి ఉండడంతో ఈ గ్రామం లోని గౌడ కుటుంబీకులు స్మశాన వాటిక వైపు ఏదైనా పని ఉందని వెళ్లాలన్న వెళ్లలేని పరిస్థితులు దాపురించాయని హాఫీజ్పేట్ హనుమాన్ యూత్ అధ్యక్షు లు ఎన్ శేఖర్ గౌడ్,టి ఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్ లు పాత్రికేయుల తో సమస్యను సత్వ రంగా పరిష్క రించేలా చూడాలని ఈ ప్రాంత కార్పోరే టర్, పూజిత జగదీశ్వర్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే రేకపూడి గాంధీ సైతం పలు మార్లు ఈ విషయమై తెలియ పరిచిన స్పందించడం లేదని వారన్నారు. బ్రతికినన్ని రోజులు ఉరుకులు పరుగులు కష్టాలు అనుభవించి కడసారి స్మశానానికి ప్రశాంతంగా వెళ్లే దారి లేదని వారు వాపోయారు. ఎన్నికల ముందు గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న క్షణాలు చేసి పెడతాం అని మాయ మాటలు చెప్పి వచ్చే కార్పొరేట ర్,లోకల్ ఎమ్మెల్యే స్మశాన వాటిక రోడ్డు కాంట్రాక్టర్ తవ్వి రెండు సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకున్న నాథుడు లేకుండా పోయారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.నూ తనంగా వెలిసిన అనేక కాలనీలు అపా ర్ట్మెంట్లలో అనేక సౌకర్యాలు కల్పిస్తున్న ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్ల కు మా గోడు పట్టదా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా గౌడ సంఘం స్మశాన వాటిక వెళ్లే దారిని బాగు చేయకపోతే భవిష్య త్తులో వారు ఈ కుటుం బీకుల నుండి ఎలాంటి సహా యము పొందలేక పోతారు అనడంలో ఎలాంటి సందేహం లేదని వారు పేర్కొ న్నారు.ఇప్పటికైనా సంబంధితులు ఈ విషయమై తక్షణమే స్పందించి 2 ఏళ్లుగా మంచిగా ఉన్న రోడ్డు ను తవ్వేసి వెళ్లిన కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని స్మశాన వాటికకు రోడ్డు పూర్తిచేయాలని శేఖర్ గౌడ్ కోరుతున్నారు.

# భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలి



**వర్షపు నీరు పోయేందుకు వీలుగా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలి**

**మణికొండ మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్ కు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**రాజేంద్రనగర్, ఆగష్టు 12 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఇటీవల భారీ వర్షాలకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో శివాలయం ప్రహరీ గోడ కూలి పక్కనే ఉన్న నాలుగు ఇండ్లు కూలిపోయాయని కూలిపోయిన ఇంటి నిర్వాహకులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ మంగళవారం మణికొండ మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్ కు వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ ఎంతగానో విస్తరించి పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్నాయని దానికి తగ్గట్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఎప్పుడు వర్షం పడిన వరద నీరు అంత రోడ్లపై చేరి వాహనదారులకు ప్రజలకు ఎంతో ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి వరద నీరు పోయేందుకు వీలుగా చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా శివాలయం ప్రహరీ గోడ కూలిన ఇంటి నిర్వాహకులకు ప్రభుత్వం ద్వారా ఇండ్ల నిర్మాణం చేపట్టా లన్నారు. మళ్లీ వర్షాలు పడితే శివాలయానికి సంబం ధించిన మిగతా ప్రహరీ గోడ కూల కూలి అవకాశం ఉందని, దానిని వెంటనే పునర్నిర్మానం చేపట్టే విధంగా ఎండోమెంట్ వారికి సూచనలు చేయాలన్నారు. మున్సిపా లిటీ పరిధిలో పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్నాయని , ఆ నిర్మాణాలు ఎలాంటి నియమ నిబంధనలను పాటించకుండా స్టేట్ బ్యాంక్ లేకుండా నిర్మాణం చేస్తు న్నారని వాటిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డమీది నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, బాబురావు, బండమీది మల్లేష్, సుమన్, సంఘం శ్రీకాంత్, యాలాల కిరణ్, భానుచందర్, షేక్ అరీఫ్, సుమ నలిని చెరుకూరి బాలాజీ, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయం

### కోట్ల నిధులు వెచ్చిస్తూ కాలనీల్లో మౌలిక వసతులుకల్పిస్తున్నాం పీఏసీ చైర్మన్ గాంధీ

### గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి




**శేరిలింగంపల్లి,ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 5 కోట్ల 42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణమ పనులకు మరియు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని శంకు స్థాపన చేసిన గౌరవ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గారు మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ.శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 5 కోట్ల 42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణమ పనులకు మరియు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణమ పనులకు మంగళవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.మొదటగా గుల్మోహర్ పార్క్ కాలనీ లో రూ.1కోటి 23 లక్షలతో సీసీ రోడ్లు,లక్ష్మి విహార్ ఫేజ్ 1 కాలనీ లో రూ.85.00 లక్షలతో సీసీ రోడ్లు,నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.58.00 లక్షలతో సీసీ రోడ్లు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్,గోపనపల్లి లో గల మంజీర డైమండ్స్ హైట్స్ లో రూ.75.00 లక్షలతో సీసీ రోడ్లు, టీఎన్జీవోస్ కాలనీ లో రూ.40.00 లక్షలతో సీసీ రోడ్లు,నానక్ రామ్ గుడా లో రూ.35.00 లక్షలతో స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ , ఖజాగుడ లో రూ.12.00 లక్షలతో సీసీ రోడ్లు,రాయదుర్గం లో రూ.1కోటి 14 లక్షలతో స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపు తున్నామని అన్ని అన్నారు.మన నగరాభివృద్ధి మన చేతుల్లోనే ఉందని, రానున్న రోజుల్లో మౌలిక సదుపాయాల కోసం మరిన్ని నిధులు కేటాయి ంచి, గచ్చిబౌలి డివిజన్‌లోని అన్ని ప్రాంతాలను వేగవంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా గత నాలుగు సంవత్స రాలుగా కోట్లాది రూపాయల నిధులతో గచ్చిబౌలి డివిజన్‌ను మోడ్రన్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దామని, రానున్న రోజుల్లో కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో ఆదర్శవంతమైన డివిజన్‌గా మారేందుకు కృషి చేస్తానని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అను గుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గారు చెప్పడం జరిగినది.

అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు,

అనుబంధ సంఘాల ప్రతినిధులు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు,

అభిమానులు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

---

# అట్టహాసంగా జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన రామ్ దేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, తెలంగాణ జర్నలిస్ట్ లు, విద్యార్థి సంఘాల నాయకులు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 12 (ప్రజా జ్యోతి) :**డిప్లొమా స్టూడెంట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర రాజదానిలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో, విద్యార్థులు, నాయకులు, తెలంగాణ జర్నలిస్టులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయ కులు, విద్యార్థులు హాజరై జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ దినపత్రిక ఎండి కే శ్రావణ్ కుమార్ విద్యార్థి నాయకుడు జగన్ ను గజమాలతో వేసి సత్కరించారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ ఎడిటర్ కే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా వారి సమస్యలను పరిష్కరించడంలో చూపుతున్న చొరవ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. రాందేవ్ ఆసుపత్రి సీఈవో యేబు మాట్లాడుతూ.. చిన్నప్పటి నుండే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, అణిచివేత నుండి ఎగసిన కొత్త యువ నాయకుడు జగన్ అని, రానున్న రోజుల్లో యువతకు జగనే ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం లో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గల ప్రెస్ క్లబ్ నాయకులు పత్రిక ఎండీ చైర్మన్ శ్రవణ్, శేషరెడ్డి అన్న, కరణ్ సింగ్, ప్రశాంత్, సూర్య ఉదయం ఛీఫ్ ఎడిటర్ బాషా షేక్, వి6 లక్ష్మణ్ ప్రసాద్, ఎన్టీవీ నవీన్ రెడ్డి, జీ న్యూస్ సాగర్ రెడ్డి, హరి, రామ్, జేఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాల నాయకులు జవ్వాజి దిలీప్, అశోక్ గౌడ్, తేజ, భానుప్రకాష్, రాహుల్ నాయక్ తదితరులు




పాల్గొన్నారు. జగన్ జన్మదిన పురస్కరించుకొని జగన్ అభిమానులు వివిధ ప్రాంతాల్లో అన్నదానాలు చేసి, పేదల ఆకలి తీర్చారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలో విద్యార్థులు మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేయగా, వివిధ జిల్లాల్లో డిప్లొమా స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు, స్టూడెంట్ జేఏసీ నాయకులు అభిమానులు కేక్ కోసి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.

---

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 12(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) ని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ గాజులరామారం వాసులు లాకోటి విజేందర్ రూ -60,000/- , ముహమ్మద్ ఇలియాస్ రూ 18,500/-, యాస్మిన్ సుల్తానా రూ . 20,000/-, 130 డివిజన్ అంజి రెడ్డి బస్తి వాసులు తెల్ల రామకృష్ణ రూ . 27,000/-, 132 డివిజన్ రంగారెడ్డి వాసులు కావడి బల్ రెడ్డి రూ . 30,000/- సీఎంర్ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, సంజీవ రెడ్డి, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బల్ రాజ్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, గణేష్, సోమన్న శ్రీధర్ రెడ్డి, గఫ్ఫార్, ఎండి నయీమ్, రహీమ్, ఖలీమ్, హరి కిరణ్, కరణ్, నర్సింహా రెడ్డి, అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కే ఎల్ మహేంద్రకు విశ్రాంతి ఉద్యోగుల నివాళులు

**ఘట్ కేసర్, ఆగస్ట్ 12, (ప్రజా జ్యోతి)** ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య మాజీ అధ్యకులు మాజీ ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె.ఎల్ మహేంద్ర కి సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఘన నివాళులర్పించారు, ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షులు కామ్రేడ్ కె.ఎల్ మహేంద్ర గారి 18వ వర్ధంతి సంధర్భంగా మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా లోని పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సుప్రభాత్ టౌన్ షిప్ కొర్రెముల లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కె.ఎల్ మహేంద్ర చిత్రపటానికి పుష్పాంజలి అర్పిస్తూ ఘన నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ కామ్రేడ్ మహేంద్ర 1922 నవంబర్ 25 న హైదరాబాద్ లో జన్మించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యన భ్యసించే సమయంలో నిజాం సర్కార్ వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అరెస్ట్ కాబడినా రాని,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశంలో ఉక్కు,సిమెంట్, బొగ్గు గని కార్మికుల సమ్మెలకు నాయకత్వం వహించారన్నారు,1970 నుంచి 1982 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులుగా కొనసాగినారని. 1996 నుంచి 2001 వరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షునిగా ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారన్నారు,1999 నుంచి 2001 వరకు ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య కు అధ్యక్షునిగా ఎన్నికకాబడినాడు. 2001 లో సింగరేణి బొగ్గు గని కార్మికుల సమ్మె కొనసాగుతున్న సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమ్మె వలన నష్టాలు వస్తున్నాయి కనుక ఒక రోజు సమ్మె కు మూడు రోజుల వేతనం కోత విధిస్తామని చెప్పగా లాభాలు వస్తే లాభాల వాటాలో 10% వాటా ఇచ్చేందుకు ఒప్పందం చేసుకొని దేశంలో ఏ ప్రభుత్వరంగ సంస్థలలో లేని విధంగా సింగరేణి కార్మికులకు లాభాల వాటా హక్కు సాధించిన గొప్ప నాయకుడు కె.ఎల్ మహేంద్ర అని ఎల్ల కాలం కార్మికుల మదిలో చిరస్థాయిగా ఉంటారని తెలిపారు.



ఈ వర్ధంతి సభలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,టి.శ్రీనివాస్, సత్యనారాయణ,ప్రతాప్ సింగ్,ఎం.డి, రఫిక్, మీరా ప్రసాద్,బాల్ రెడ్డి ,అరుల్ కుమార్ తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపులో ప్రధాని మోడీ హస్తం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ శంషాబాద్ లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం




**రాజేంద్రనగర్, ఆగష్టు 12 (ప్రజా జ్యోతి)** ఓట్ల తొలగింపులో ప్రధాని మోడీ హస్తం ఉందని కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మతో కాంగ్రెస్ పార్టీ నాయకులు శవయాత్ర నిర్వహించి శంషాబాద్ లోని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓట్లు తొలగింపులు ప్రధాని మోడీ హస్తం లేకుంటే ఎందుకు భయపడుతున్నారని అన్నారు. అన్ని ఆధారాలతో రాహుల్ గాంధీ మహాకూటమి సభ్యులు ఎన్నికల కమిషన్ ని కలవడానికి వెళితే అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఒకే వ్యక్తికి ఒకే ఓటు ఉండాలనే నినాదంతో రాహుల్ గాంధీ మహాకూటమి సభ్యులు ముందుకు కొనసాగుతున్నారని పేర్కొన్నారు. అమెరికా లాంటి దేశాల్లో కూడా బ్యాలెట్ పేపర్ వాడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ లేకపోతే బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యేదే కాదన్నారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రధానిగా రాహుల్ గాంధీ అవుతారని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని, వెంటనే రాహుల్ గాంధీకి కేంద్రం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలపల్లి నరేందర్, సదాలక్ష్మి, గడ్డం విజయ శేఖర్ యాదవ్, మైలారం సులోచన, సంజయ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శంషుద్దీన్, తాజ్ బాబా, అంజయ్య, కుమార్, నరసింహ, శ్రీధర్, అక్రమ్, రవి, లింగం గౌడ్, రఘు, చందు, నరసింహ, అభిషేక్, రాకేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక సాయం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** నేటి రోజుల్లో పేదింట్లో ఆడపిల్ల వివాహం చేయాలంటే ఆర్థిక భారంతో కూడుకున్నది. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు ఆడపిల్ల పుట్టింటి వాళ్లు తమ స్థాయికి తగ్గట్టుగా ఇచ్చుకునే కట్న కానుకలు పేదింటికి చెందిన ఆడపిల్ల తల్లిదండ్రులకు తల భారంగా మారుతుంది. ఈ క్రమంలో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన తాడూరి పుష్పలీల అంజయ్య దంపతుల కుమార్తెకు వివాహం నిశ్చయమైంది. ఈ విషయం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 1 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ దృష్టికి వచ్చింది. విషయం తెలుసుకున్న వెంటనే ఆయన స్పందించి ఆ నిరుపేద దంపతులకు తన వంతుగా 10 వేల రూపాయల నగదు ను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నేటి రోజుల్లో ఆడపిల్ల వివాహం చేయడం నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులకు ఇబ్బందిగా మారుతుందన్నారు. ఒక పేద కుటుంబం వివాహానికి ఆర్థిక సాయం అందజేయడం తనకు ఆత్మసంతృప్తి మిగిల్చిందన్నారు. సాటి మనుషులు కష్టాల్లో ఉంటే చూస్తూ ముందుకు వెళ్లే మనస్తత్వం తనది కాదని,వారి కష్టాలు ఎలా ఉంటాయో తాను ప్రత్యక్షంగా చూశానని, ఎంతో కొంత వారికి తోడ్పాటు అందించడమే తన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా పుష్పలీల అంజయ్య దంపతులు మాట్లాడుతూ తమకు ఆర్థిక సాయం అందజేసేందుకు ముందుకు వచ్చిన గ్యారాల శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయం అడిగిన చేయడానికి ముందుకు రాని నేటి రోజుల్లో అడగకుండానే ముందుకు వచ్చిన ఆయన మనసు చాలా గొప్పదన్నారు. తమ ఇంటికి పెద్ద కుమారుడి లాగా,తమ కూతురికి సోదరుడిలాగా ఆయన చూపిన దాతృత్వం చాలా గొప్పదన్నారు. భగవంతుడు ఎక్కడో ఉండడని గ్యారాల శ్రీనివాస్ గౌడ్ లాంటి మనుషుల రూపంలో పేదలకు సాయం అందజేస్తాడని వారన్నారు.